భూ వివాదాల్లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- కలెక్టర్ విజయేందిర బోయి

సదస్సులో దరఖాస్తులపై ఆరా తీస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మూసాపేట, మే 5 : భూ వివాదాలు లేని గ్రామాలుగా రికార్డులను తీర్చి దిద్దడమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను కోనసాగుతాయని, భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మూసాపేట మండలంలోని చక్రాపూల్ ప్రభుత్వ పాఠశాలలో, తుంకినీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం రెవన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సులను కలెక్టర్, అదనపు కలెక్టర్ మోహన్‌రావు సందర్శించారు. రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను ఆడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దర ఖాస్తుల స్వీకరణపై అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తోపాటు మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి చట్టం అమలులో భాగంగా జిల్లాకు ఒక్క మండలాన్ని ఎంపిక చేసినట్లు, మన జిల్లాలో మూసాపేట మండలాన్ని తీసుకున్నామని చెప్పారు. రెవెన్యూ చట్టంపై రైతులకు భూములపై పూర్తి హక్కులను కల్పించేందుకే రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులో భూ రికార్డుల్లో పేర్ల తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం, నిషేధిత జాబితాల్లో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్‌లు, పట్టాదార్ పాస్‌బుక్కులు లేక పోవడం, సాదా బైనామా కేసులు, హద్దుల నిర్ధారణ తదితర సమస్యలపై దరఖాస్తు చేసు కోహాలని సూచించారు. ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ఆఫ్‌లో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల వివరాలను డిజిటలైజ్ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతిఒక్కరికీ ఆధార్ కార్డు ఉన్నట్లుగానే 14అంకెల విశిష్ట సంఖ్య కేటాయిస్తూ భూములకు కార్డులు అందజేస్తామని చెప్పారు.

ఈ కార్డుల ఆధారంగానే ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా వరి కొను గోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో నవీన్, తాసీల్దార్లు రాజు, జయలక్ష్మి, డిప్యూటీ తాసీల్దార్లు ఆంజనేయులు, శ్రీనివాసులు, ఆర్ఐ అరుణ్, రవి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

కొత్తపల్లిలో ఇసుక అనుమతులు రద్దు చేయాలని దీక్ష చేస్తున్న రైతులు

జడ్చర్ల(మిడ్జిల్), మే 5 : జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం కొత్తపల్లిలో ఇసుక అనుమతులను నిలిపివేయిస్తానాన్ని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ మిడ్జిల్ మండలాధ్యక్షుడు పాండుయాదవ్, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ జెడ్పీటీసీ శశిరేఖా బాలు, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగారెడ్డి డిమాండ్ చేశారు. ఇసుక అనుమతులను రద్దుచేయాలని కొత్తపల్లి రైతులు, గ్రామస్తులు సోమవారం చేపట్టిన దీక్షకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లిలో పట్టా భూ మల్లో అనుమతుల పేరుతో అక్రమంగా ఇసుకను తరలించేందుకు ఇసుక మాఫియా చేస్తున్న ప్రయత్నాలను అరికట్టి ఇసుక అనుమతులను రద్దుచే యించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో మిడ్జిల్ మండలం నుంచి చెంచా ఇసుకను తరలించకుండా కాపాడుతానని మండల రైతులకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నిలబెట్టు కోవాలని కోరారు. ఇసుకమాఫియా చెప్పినట్లు అధికారులు వ్యవహరిస్తూ అడ్డుకుంటే కేసులు చేసి జైలుకు పంపిస్తామని పోలీసులు బయ పెడుతున్నారని రైతులు తెలిపారు. ఇసుక అనుమతులు ఇచ్చిన దగ్గర కాకుండా సంబంధం లేని భూముల్లో ఇసుకను తరలించేందుకు ప్రయత్నిస్తున్నారని ఇదేమని రైతులు అడిగితే దాడులకు దిగుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు రఫిక్, రాధిక వెంకట్‌రెడ్డి, సునితా నర్సింహారెడ్డి, మణెమ్మ కాడయ్య, వెంకటయ్య, యూత్‌వింగ్ అధ్యక్షుడు బంగారు, మాజీ ఉపసర్పంచ్ మతిన్, విద్యార్థినాయకుడు నవీన్‌చారి, లక్ష్మణ్‌పవర్, కృష్ణానాయక్, శేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రవీంద్ర, బచ్చయ్య, అంజి, కుమార్, రాజు, పాండు ఉన్నారు.

బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడి ఎంపిక

మక్తల్, మే 5: బీఆర్ఎస్ కృష్ణ మండలం సోషల్ మీడియా అధ్యక్షుడిగా సునీల్ కుమార్ ఎంపిక యాడు. ఈ సందర్భంగా సుల్ కుమార్ మాట్లాడుతూ.. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిఆదేశాల మేరకు ఈ నియామకం జరగడం ఆనందాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేయడంతోపాటు ప్రజా సమస్యలను పరిష్కరించడం వంటి బాధ్యతలు చేపట్టేందుకు బీఆర్ఎస్, మక్తల్ మాజీ ఎమ్మెల్యే ఎంతో నమ్మకంగా ఎన్నుకున్నందుకు పార్టీ, మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతాభివందనాలు తెలియ జేశారు. పార్టీ శ్రేయస్కరం తోపాటు, ప్రజా సమస్యల కోసం సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ అప్పగించిన బాధ్యతను కర్తవ్యంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.

4కిలోల క్యాన్సర్ కణితి తొలగింపు

నారాయణపేట టౌన్, మే 5 : దామరగిద్దకు చెందిన ఉశంతమ్మ కొన్ని నెలలుగా కడుపులో ఉన్న 4కిలోల క్యాన్సర్ కణితితో బాధపడుతూ గీత మల్టీ స్పెషాలిటీ దవాఖానలో వైద్యులను సంప్రదించింది. కాగా మహబూబ్‌నగర్‌కు చెందిన ప్రఖ్యాత క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు రాజ్‌కుమార్, నారాయణపేటకు చెందిన శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విశ్వనాథ్, శ్రీ వైద్య నిపుణురాలు గీత ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్సతో ఆ మహిళా గర్భంలో ఉన్న 4కిలోల కణితిని తొలగించారు. ఈ సందర్భంగా ఉశంతమ్మ కుటుంబికులు, బంధువులు వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహిళ అదృశ్యం

నవాబ్‌పేట, మే 5 : మండలంలోని పోమాల గ్రామానికి చెందిన కొండ నోళియాదమ్మ(35) అదృశ్య వైపట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఆయన కథనం మేరకు యాదమ్మ ఈనెల 2వ తేదీన తన సొంత ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని వివరించారు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని వివరించారు.

యాదమ్మ తమ్ముడు నర్సింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు

నారాయణపేట, మే 5 : రైతుల సాగు సమస్యలు పరిష్కరించి, అధిక దిగుబడులను సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సమన్వయంతో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని రూపొందించింది. దీనిలో భాగంగా వ్యవసాయ పాలిటెక్నిక్, నారాయణపేట శాస్త్రవేత్తలు ఈ నెల 5 నుంచి జూన్ 15వ తేదీ వరకు జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటించి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని మద్దూరు, గుండుమల్, జాజాపూర్, పేరపల్ల, బైరంకొండ, కంసాన్‌పల్లి గ్రామాలను ఎంపిక చేశారు. ఈ వానకాలంలో రైతులు వేయవల్సిన పంటలు, ఎంచుకోవల్సిన విత్తనాలు, యూరియా, రసాయనాలు వాడకాన్ని తగ్గించడం, సాగునీటి సద్వినియోగం, పంట మార్పిడి, హస్రావరణ పరిరక్షణ వంటి పద్ధతులపై మెలకువలను రైతులకు తెలుపనునారు. ఈ అవకాశాన్ని రైతులు విని యోగించుకోవాలని వ్యవసాయ పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ పరిమళ కుమార్, డాక్టర్ జేడి. సరిత తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తున్న పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, మే 5 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశపు హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దర ఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి పోర్టల్‌లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 32 దర ఖాస్తులు రాగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో రామచందర్, అధికారులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ క్రీడకారులకు సన్మానం

ఈనెల 1వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల ఛాంపియన్ షిప్ పోటీల్లో 49కేజీల కేటగిరీలో బాలమణి, 73 కేజీల కేటగిరిలో శివరంజని గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయస్థాయికి ఎంపిక కావడంపై కలెక్టర్ సిక్త పట్నాయక్ క్రీడాకారులను సన్మానించారు. అలాగే ఈనెల 25వ తేదీ నుంచి చండీగఢ్‌లో జరిగే జాతీయస్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని కలెక్టర్ క్రీడాకారులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వెంకటేశ్, అసోసియేషన్ సెక్రటరీ రవికుమార్, పీడీలు బాలరాజు, వెంకటేశ్, సాయినాథ్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

ఎస్పీ కార్యాలయంలో..

నారాయణపేట, మే 5 : జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 11మంది అర్జీదారులు ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌కు అర్జీలను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ వారితో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, అనంతరం క్షేత్ర స్థాయి లో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి, తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పీ తెలిపారు. ఎస్పీ ఆఫీస్‌కు, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలుపాలని ఎస్పీ పేర్కొన్నారు.

జడ్చర్ల బైపాస్ రోడ్డుకు కేంద్ర మంత్రి సానుకూల స్పందన

- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్లటౌన్, మే 5 : జడ్చర్ల సమగ్రాభివృద్ధిలో భాగంగా జడ్చర్ల బైపాస్ రోడ్డు నిర్మించాలన్న వినతిపై రోడ్లు, జాతీయ రహదారులశాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలం తెలిపినట్లు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం తెలంగాణ పర్యటనలో భాగంగా నందిగామ మండలం కన్హా శాంతివనానికి వచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని మహబూబ్‌నగర్ ఎంపీ అరుణతో కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి తెలిపారు. జడ్చర్ల-హైదరాబాద్ 44వ జాతీయర హదారి, జడ్చర్ల-కల్వకుర్తి 167వ జాతీయరహదారిని అనుసంధానం చేస్తూ జడ్చర్లలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కేంద్రమంత్రిని కోరినట్లు తెలిపారు. జడ్చర్ల సమీపంలోని పోలేపల్లి సెజ్‌లో పరిశ్రమలు, అలాగే నర్సీ మాంజీ యూనివర్సిటీ, పలు అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో ఉన్న విద్యాసంస్థలు, రైల్వే డబుల్‌లైన్, 44వ, 167వ జాతీయర హదారులు జడ్చర్ల మీదుగా ఉండడంతో పెరిగిన ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా జడ్చర్ల బైపాస్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరినట్లు తెలిపారు. జడ్చర్ల బైపాస్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి వెల్లడించారు.

మాజీ జెడ్పీటీసీకి ఘన నివాళి

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట, మే 5 : మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు విద్యావతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయలు శేఖర్, జగదీశ్వర్, విజయమోహన్ రెడ్డి, రఘునందన్‌గౌడ్, రవీందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు సమ్మె నోటీసు అందజేత



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

మహబూబ్‌నగర్ అర్బన్, మే 5 : లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని సీఐటీయూ, అనుబంధ సంఘాల నాయకులు సోమవారం కలెక్టర్ విజయేందిర బోయిను కలిసి సమ్మె నోటీసు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా మే20న చేపట్టే సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్మికులు పాల్గొంటారని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కుమూర్తి కలెక్టర్‌కు వివరించారు.

20న జాతీయ సమ్మె

నారాయణపేట, మే 5 : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు, సీనియర్ మెటీలు అందరూ పాల్గొంటున్నట్లు పేట మండల ఎంపీడీవో సుదర్శన్‌కు ఆ సంఘం నాయకులు సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకుడు కాశీనాథ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని, దేశ సంపదను బడా బాబులకు అప్పజెప్పే నేషనల్ మోనిటైజేషన్ పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ మతోన్మాద విధానాలకు నిరసనగా ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను నారాయణపేట జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, రఘుపతి, వెంకటేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి భగత్‌సింగ్

- ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య
- దేశ సమగ్రత కోసం యువత పోరాడాలి
- భగత్‌సింగ్ మేనల్లుడు, ప్రొఫెసర్ జగ్‌మోహన్‌సింగ్
- మక్తల్‌లో భగత్‌సింగ్ విగ్రహావిష్కరణ

మాట్లాడుతున్న ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

మక్తల్, మే 5 : బ్రిటిష్ వారి దుర్మార్గాన్ని ఎదురించి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి భగత్‌సింగ్ అని ఖమ్మం జిల్లా ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్‌లో సీపీఐ(ఎంఎల్-మాస్‌లైన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షాహిద్ భగత్‌సింగ్ విగ్రహాన్ని భగత్‌సింగ్ మేనల్లుడు, ప్రొఫెసర్ జగ్‌మోహన్‌సింగ్‌తో కలిసి గుమ్మడి నర్సయ్య ఆవిష్కరించారు. అనంతరం స్థానిక నెహ్రూగంజ్‌లో సీపీఐ(ఎంఎల్-మాస్‌లైన్)రాష్ట్ర నాయకుడు ఎం కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ భారత దేశ విముక్తి కోసం ఉరి కంబాన్ని ముద్దాడిన భగత్‌సింగ్ ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అనంతరం భగత్‌సింగ్ మేనల్లుడు, ప్రొఫెసర్ జగ్‌మోహన్‌సింగ్ మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం యువత ఐక్యం పోరాడాలని, ప్రస్తుతం దేశంలో అనేక రుగ్మతలు పెచ్చరిల్లుతున్నాయని వాటి నిర్మూలించేందుకు భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోహాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాస్‌లైన్ కేంద్ర నాయకుడు కేజీ రాంచందర్, టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యం, హన్మేశ్, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి రాముతోపాటు పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

కృష్ణ, మే 5: మండలంలో కృష్ణానది నుంచి రాత్రి వేళల్లో కొనసాగుతున్న ఇసుక అక్రమ అరికట్టాలని బీఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్‌పాటిల్, మాజీ మార్కెట్ చైర్మన్ శివప్ప పేర్కొన్నారు. ఈ విషయమై శనివారం తాసీల్దార్ వెంకటేశ్, ఎస్సై నవీద్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని పేర్కొన్నారు. కృష్ణానది నుంచి రాత్రివేళలో టిప్పర్ల ద్వారా విచ్చల విడిగా ఇసుక తరలిస్తూ వేలకు వేలు సొమ్ము చేసుకుంటారని, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోహాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో నాయకులు అమరేశ్, శంకర్‌నాయక్, మహాలింగ, భీము, దేవేంద్రప్ప, వెంకటేశ్, సురేశ్, తేజ, కృష్ణ, సురేశ్, నర్సింహా రెడ్డి, లక్ష్మణ్, లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నారాయణపేటరూరల్, మే 5 : పేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. మొదటగా ఆ సమయం లో పాఠాలు బోధించి మరణించిన ఉపాధ్యాయులకు, తోటి సహచర చనిపోయిన మిత్రులకు, ఉగ్రదాడిన మృతి చెందిన వారికి సంతాపం ప్రకటించారు. అనంతరం గురువులు రాంచంద్రయ్య, పద్మారెడ్డి, మల్లప్ప, జయప్రకాశ్, కిషన్‌రావులను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. పదో తరగతి పూర్తి చేసి 36 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బ్యానర్లను తొలగించడం పిరికి పంద చర్య

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాము

ఫ్లెక్సీల తొలగింపుపై మాట్లాడుతున్న రాము

దేవరకద్రరూరల్(చిన్న చింతకుంట), మే 5 : బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను తొలగింప చేయడం పిరికి పందల చర్యలని, దానికి సరైన జవాబు ఇచ్చితీరు తామని చింతకుంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాము హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మండల నాయకులతో కలిసి సోమవారం చింతకుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చింతకుంట మండలం ఫర్దీపూర్ నుంచి ముచ్చింతలకు వెళ్లే రోడ్డులో, అలాగే పెద్ద వడ్డెమాన్‌లో ఇనుప ఫ్రేమ్‌లతో తయారు చేయించి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలు పెడితే, గుర్తు తెలియని కొందరు ఉద్దేశపూర్వకంగా ఆ ఫ్లెక్సీలను తొలగించడం సబబు కాదన్నారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ, చింతకుంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కరుణాకర్‌రెడ్డి, మోహన్ గౌడ్ పాల్గొన్నారు.

దేశభక్తి, దైవభక్తిని పెంపొందించాలి

జడ్చర్లటౌన్, మే 5 : విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక అంశాలు, దేశ భక్తి, దైవ భక్తిని పెంపొందించేలా బోధనలు అందించాలని జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత అన్నారు. ఆర్యసమాజం, దయానంద విద్యా మందిరం ఆధ్వర్యంలో సోమవారం జడ్చర్లలో వైదిక బాలుర యువశక్తి నిర్మాణ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులలో సంస్కృతి, సాంప్రదాయాలు, నైతిక విలువలు కలిగిన విద్యను అందించాలన్నారు. అంతకుముందు పలువురు వక్తలు మాట్లాడుతూ వైదిక బాలుర యువశక్తి నిర్మాణ శిక్షణ శిబిరంలో విద్యార్థులకు నైతిక విలువలు, మహనీయుల జీవిత చరిత్ర, సంధ్య, దైవజ్ఞానం, దేశ భక్తి, దైవ భక్తి, వేద మంత్రోచ్చారణలు, కరాటే, ఆటలు, సాంస్కృతిక అంశాలను నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రభాకర్, మునిదర్, నరసయ్య, కరుణాకర్‌సింగ్, సిద్ధి రామయ్య, మహేశ్వర్, రాధాకృష్ణ, లావణ్య, నర్సింహులు, జయకుమార్, రాజేశ్వరరావు, కృష్ణయ్య, అంజనాచారి, స్రవంతి, నందిని, విజయలక్ష్మీ, విద్యార్థులు ఉన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

ధన్వాడ, మే 5 : మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఎంఈవో గాయత్రి వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థులకు యోగా, క్రాఫ్ట్, రామాయణ, మహాభారత కథలను నేర్పిస్తామన్నారు. విద్యార్థులు శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, నారాయణచారి, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అవమానాన్ని ఖండిస్తున్నాం

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 5 : భగీరథ మహర్షికి జరిగిన అవమానాన్ని ఖండిస్తున్నామని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రీన్‌బెల్ట్‌లో ఆదివారం భగీరథ మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన పట్టికి కాంగ్రెస్ నాయకులు హాజరుకాకపోవడం భగీరథానికి, సగర జాతికి అవమానం జరిగిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసుదన్ రెడ్డిజన్మదిన వేడుకలు జరుపుకోడానికి సమయం ఉందికాని బీసీ సగర జాతి ఆరాధ్యదైవం అయిన భగీరథ మహర్షికి నివాళులర్పించడానికి టైం లేదా అంటూ నిలదీశారు. బీసీలపై మీకు ఎంత అభిమానం ముందో తెలుస్తుందన్నారు.

రైతుల సమస్యలు ఎమ్మెల్యేలకు పట్టావా?

ధన్వాడ/మరికల్, మే 5 : పేట జిల్లాలో వరి కొను గోలు కేంద్రాల్లో నిత్యం రైతన్నలు ఇబ్బందులు పడుతున్నా పేట జిల్లా ఎమ్మెల్యేలకు రైతుల సమస్యలు పట్టడంలేదని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిల్లర్లు తమ టార్గెట్ దాటిందని కొనుగోలు నిలిపివేస్తుండడంతో మిల్లుల వద్ద మూడు రోజులు పడిగాపులు కాసిన రైతులు వెనుతిరిగి వెళ్లే పరిస్థితి ఎందుకు వస్తుందన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకొని రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రేపు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపికలు

మహబూబ్‌నగర్ అర్బన్, మే 5 : జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో బుధవారం జూనియర్ సాఫ్ట్ బాల్ (బాలుర) ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికలు న